పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన సెక్టార్ అధికారి

పెనుబల్లి, మే 11: ఈ నెల 13న జరగబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సెక్టార్ అధికారి, ఏవో ప్రసాద రావు శనివారం సందర్శించారు. కావాల్సిన వసతులు, విద్యుత్ ఏర్పాటు, మంచి నీటి సౌకర్యాలు, ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అనంతరం సిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు.

రెండు రోజులు మద్యం దుకాణాలు బంద్

వైన్‌షాపులు బంద్ చేయిస్తున్న పోలీసులు

వైరాటౌన్, మే 11: వైరా నియోజకవర్గంలోని వైరా, కొణిజర్ల, ఏన్కూరు మండలాల్లో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆది, సోమవారాల్లో వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు మూసివేయాలని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. శనివారం ఎక్సైజ్ సీఐ మమత, ఎక్సైజ్ సిబ్బంది బంద్ చేసి సీల్ వేశారు. రెండు రోజుల పాటు వైన్ షాపులు బంద్ చేయనుండంతో మద్యం ప్రియులు ముందుగానే వైన్‌షాపుల ముందు బారులు తీరి మద్యం కొనుగోలు చేశారు.

శ్రీవారి నిత్య అన్నదానానికి రూ.లక్ష విరాళం

ఎర్రుపాలెం, మే 11 : జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారు ముత్యాల కవచ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కృష్ణాజిల్లా కంచికచర్ల పట్టణానికి చెందిన కుర్ర అప్పారావు దంపతులు శ్రీవారి నిత్య అన్నదానానికి లక్ష రూపాయలు విరాళాన్ని ఆలయ కార్య నిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావుకు అందజేశారు.

సెల్ ఫోన్‌తో పిల్లలపై దుష్ప్రభావం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ కనకదుర్గ

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 11: సెల్ ఫోన్ వాడకంతో పిల్లలపై దుష్ప్రభావం పడుతుందని క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ కలిదిండి కనకదుర్గ అన్నారు. 'పిల్లల పెంపకం-వారిపై సెల్ ఫోన్ దుష్ప్రభావం' అంశంపై శనివారం నగరంలో అవగాహన సదస్సును సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ బాధ్యులు నిర్వహించారు. పిల్లలను ఒత్తిడికి దూరంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలా పెంచవచ్చో వివరించారు. వచ్చే విద్యాసంవత్సరంలో నగరంలో సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో హార్వెస్ట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ యలమంచిలి నాగమణి, కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్, ప్రిన్సిపాల్/డైరెక్టర్ రామసహాయం పార్వతిరెడ్డి, సెడార్ వ్యాలీ స్కూల్ డైరెక్టర్ చల్లపల్లి ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ శక్తులను ఓడించాలి

ఖమ్మం సిటీ, మే 11: రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే.. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ శక్తులను ఓడించాలని, లౌకిక శక్తులను గెలిపించాలని ప్రత్యామ్నాయ పౌర సమూహం(సీసీఏ) ప్రతినిధులు డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, డాక్టర్ వై రవీంద్రనాథ్, రవిమారుత్, స్పర్శ బాస్కర్, మనోహర్ రాజు కోరారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. లౌకిక శక్తుల గెలుపుతోనే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని అన్నారు.

రూరల్‌లో 100 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

ఖమ్మం రూరల్, మే 11 : మండలంలో సోమవారం జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మండల వ్యాప్తంగా ఎన్నికల అధికారులు 100 పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేశారు. జిల్లాలోనే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఖమ్మం రూరల్ మండలంలోనే ఏర్పాటు చేశారు. అత్యధిక ఓటర్లు కలిగిన మండలంగా ఖమ్మం రూరల్ మండలం ఉంది. పాలేరు నియోజకవర్గంలో మొత్తం 2,40 806మంది కాగా, కేవలం రూరల్ మండలంలోనే 91,875 మంది ఓటర్లు ఉండడం విశేషం. అత్యల్పంగా కాచిరాజుగూడెం గ్రామ పరిధిలోని రేగులతండ పోలింగ్ బూత్ నెంబర్85లో కేవలం 180మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఆదివారం పోలింగ్ కేంద్రాలను సిబ్బంది, ఎన్నికల సామగ్రి పంపిణి చేయనున్నారు. దీనికోసం మండలంలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు చేశారు.

అర్చకుల సమావేశం

ఎర్రుపాలెం, మే 11 : తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఖమ్మం పరిశీలకులు ఆర్.సమత ఆధ్వర్యంలో ఎర్రుపాలెం, బోనకల్లు, మధిర, చింతకాని మండలాల డీడీఎన్ అర్చకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆలయం పేరు మీద బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయాలని, 43(10) రిజిస్ట్రేషన్ చేయాలని, పబ్లికేషన్, దేవాలయాల భూముల అన్యాక్రాంతం కాకుండా బోర్డు ఏర్పాటు చేయాలని, డీడీఎన్ అటెండెన్స్ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారులు కే.జగన్మోహన్‌రావు, సీ.హెచ్.రామకోటేశ్వరరావు, జమలాపురం ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ, డీడీఎన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎం.రమేష్‌శర్మ, ఎం.భార్గవచార్యులు, అర్చకులు పాల్గొన్నారు.

గత కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే
బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

చింతకాని, మే 11 : గత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయలేని 6 గ్యారెంటీలే రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థులకు, పార్టీకి శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం మండల పరిధిలో పలు గ్రామాల్లో జరిగిన చివరిరోజు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముమ్మరంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలిపారని, కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమాలలో నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధసంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

వైరా రూరల్: ఎన్నికల ప్రచారంలో నామా తనయుడు

మామ గెలుపు కోసం కోడలి ప్రచారం

ముదిగొండ, మే 11 : నామా గెలుపు కోరుతూ ఆయన కోడలు మనోజ్ఞ ప్రచారం నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని చిరుమర్రి ప్రచారంలో ముందుగా ఆమె ట్రాక్టర్ నడుపుతూ వినూత్న ప్రచారం చేశారు. అనంతరం ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుపై ఓటేసి తన మామను గెలిపించాలని కోరారు. నామా ఎప్పుడూ జిల్లా అభివృద్ధి గురించే ఆలోచిస్తారని మీరు ఓటు వేసి గెలిపించి మరో సారి పార్లమెంట్‌కు పంపిస్తే జిల్లా మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కూలీలకు శీతల పానియాలు అందించి, వేసవిలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తోట ధర్మారావు, వీరబాబు, సామినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో ఇంటింటి ప్రచారం..

సత్తుపల్లి, మే 11: ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పట్టణంలోని మసీద్‌రోడ్ 4వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికెళ్లి నామాకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని కాకర్లపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగార్జున పుష్పావతి, కంచర్ల నాగయ్య, వెంకటేశ్వరరావు, దేవరపల్లి సత్యనారాయణ, రమేశ్, మోరంపూడి వెంకటేశ్వరరావు, నర్సింహారావు, నాగార్జున వెంకటాచారి పాల్గొన్నారు.

వేంసూరు మండలంలో..

వేంసూరు, మే 11: నామా నాగేశ్వరరావు గెలుపు కోరుతూ మండలంలోని అడసర్లపాడు, లింగపాలెం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తండ్రి గెలుపునకు తనయుల ప్రచారం

వైరారూరల్, మే11: బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఆయన తయుడు శనివారం మండలంలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని విప్పలమడక గ్రామంలో నామా తనయులు నామ పృథ్వితేజ, భవ్యతేజ, నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కేజీ సిరిపురం గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పృథ్వితేజ మాట్లాడుతూ 13న జరిగే ఎన్నికల్లో తన తండ్రికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నామ తమ్ముడు, విప్పలమడక, కేజీ సిరిపురం గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ నడుపుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న నామా మనోజ్ఞ

మధిరలో...

మధిర, మే 11 : బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోరుతూ మధిరలో ముమ్మరంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీ.వీ.ప్యాడ్‌ను ఓటర్లకు చూపిస్తూ 1వ నెంబర్‌పై నొక్కి నామా నాగేశ్వరరావుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బోనకల్లులో..

బోనకల్లు, మే 11 : పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కాంక్షిస్తూ మండలంలోని 22 గ్రామాల్లో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు కారు గుర్తుపై ఓటు వేయాలని నామాను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీసర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ర్యాలీలు

రఘునాథపాలెం, మే 11: ఖమ్మం ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శనివారం నగరంలోని అన్ని డివిజన్లలో ర్యాలీలు నిర్వహించారు. హెచ్.ప్రసాద్, చిలుమూరు కోటి, ఎండి.ఫయాజ్, చిలుకోటి వెంకట సుబ్బారావు, మల్లేశం, కె.రాజు, మేడబోయిన ఉపేందర్, కొట్టే నాగేంద్రబాబు, కొట్రాల ఉపేంద్రాచారి, షేక్ మదార్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి: ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి

వేంసూరు: అడసర్లపాడులో..

చింతకాని : నేరడలో..

మధిర : సిరిపురంలో..

బోనకల్లులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రఘునాథపాలెం మండలంలో..

మీ భద్రత.. మా బాధ్యత

ఓటర్లంతా నిర్భయంగా ఓటేయాలి
కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం
అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు

మామిళ్లగూడెం, మే 11: పార్లమెంట్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు లా అండ్ ఆర్డర్ డీసీపీ ప్రసాద్‌రావు చెప్పారు. ఓటర్లంతా నిర్భయంగా ఓటేయవచ్చని అన్నారు. శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చూసేందుకు, భద్రతపై ఓటర్లకు భరోసా ఇచ్చేందుకు కేంద్ర పోలీస్ బలగాలతో కలిసి పోలీసులు నగరంలో శనివారం రాత్రి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే నాకాబందీ నిర్వహించామని, కీలక-సున్నిత ప్రాంతాలపై నిఘా ఉంచామని, తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ రన్ విజయ్ సింగ్, ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సీఐలు శ్రీహరి, భానుప్రకాశ్, బాలకృష్ణ, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఖమ్మం నగరంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలి..

ఖమ్మం రూరల్, మే 11 : ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సరైన రక్షణ వ్యవస్థ ఉండాలని అడిషనల్ డీసీపీ ప్రసాదరావు అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు లోక్‌సభకు ఎన్నికల బందోబస్తుకు వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఎన్నికల విధానాలపై బ్రీఫింగ్ ఇచ్చారు. శనివారం మండలంలోని బైపాస్‌రోడ్ ప్రక్కన గల టీసీవీ ఫంక్షన్‌హాల్ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డీసీపీ, ట్రైనీ ఐపీఎస్ పీ మౌనిక మాట్లాడారు. ఉదయం ఏడుగంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో పోలింగ్ కేంద్రాల వద్ద, పరిసర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం జరగకుండా చూడాలన్నారు. ఓటు వేయడానికి వచ్చిన వారు క్యూలైన్లలో ఉండే విధంగా చూడాలన్నారు. భద్రత కల్పించడం, శాంతిభద్రతలను పరిరక్షించడం తప్పా పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇతర అంశాలలో ప్రమేయం ఉండరాదన్నారు. ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన డ్యూటీ పాయింట్ పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లవద్దన్నారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ఓటర్ల నుంచి పోన్లు, పర్సులు ఎలాంటి వస్తువులను డ్యూటీలో ఉన్న సిబ్బంది తీసుకోకూడదన్నారు. అలాగే పోలింగ్ బూత్‌లోకి ఎలాంటి వస్తువులను అనుతించవద్దన్నారు. కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ రాజిరెడ్డి, ఎస్సై రామారావు పాల్గొన్నారు.

బందోబస్తును సమర్థవంతంగా నిర్వహించాలి

మధిర, మే11 : ఎన్నికల బందోబస్తును సమర్థవంతంగా నిర్వహించాలని ఖమ్మం ఏఎస్పీ అవినాష్‌కుమార్ అన్నారు. శనివారం మధిరలో రెడ్డిగార్డెన్స్‌లో లోక్‌సభ ఎన్నికల బందోబస్తుకు వెళ్తున్న పోలీస్‌సిబ్బందికి ఎన్నికలలో విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడారు. ప్రతి సిబ్బంది, అధికారి దగ్గర ఉన్నతాధికారుల ఫోన్ నెంబర్లు తప్పక ఉండాలని, స్ట్రైకింగ్‌ఫోర్సు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సు ఎక్కడ విధుల్లో ఉన్నారో ప్రతిఒక్కరికీ తెలిసి ఉండాలన్నారు. సమావేశంలో సీఐలు మధు, శ్రీధర్, అంజన్‌రావు, ఆర్ఐ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

వైరా టౌన్, మే 11: పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని వైరా ఏసీపీ రహమాన్ పోలీస్ సిబ్బందికి సూచించారు. ఎన్నికల బందోబస్తుకు వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఎన్నికల్లో విధివిధానాలపై టీఎస్ఎస్ డబ్ల్యూఆర్ జూనియర్ కాలేజ్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఉదయం 7 నుంచి సాయంత్రం 4గంటల వరకు జరిగే పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం జరగకుండా చూడాలన్నారు. ప్రతిఒక్కరూ వారికి కేటాయించిన డ్యూటీ పాయింట్ విడిచి వెళ్లొద్దన్నారు. ప్రతి సిబ్బంది అధికారి దగ్గర ఉన్నతాధికారుల ఫోన్ నెంబర్లు ఉండాలని, సైక్లింగ్ ఫోర్స్, స్పెషల్ సైక్లింగ్ ఫోర్స్ ఎక్కడ విధుల్లో ఉన్నారో ప్రతిఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. సమావేశంలో సీఐలు సాగర్, వెంకన్న, రమేశ్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్ : మాట్లాడుతున్న ట్రైనీ ఐపీఎస్ పీ మౌనిక

అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఖమ్మం ఏఎస్పీ అవినాష్‌కుమార్

వైరాటౌన్ : మాట్లాడుతున్న ఏసీపీ రహమాన్

ఓటరు చైతన్య ద్విచక్రవాహన యాత్ర ముగింపు

సత్తుపల్లి, మే 11: కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ చేపట్టిన ఓటరు చైతన్య ద్విచక్రవాహన యాత్రను శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ద్విచక్రవాహనంపై గ్రామాలు, పట్టణాలు తిరుగుతూ 100శాతం ఓటింగ్ లక్ష్యాన్ని చేరుకోవాలని సుధాకర్ చేపట్టిన యాత్రను అందరూ ఆదర్శంగా తీసుకుని ఓటింగ్‌శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. యాత్ర చేపట్టిన సుధాకర్‌ను అభినందించారు. సుధాకర్ మాట్లాడుతూ ఏప్రిల్ 23న జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ప్రారంభించిన ఓటరుచైతన్య యాత్ర ఉభయ ఖమ్మం జిల్లాలోని అనేక పట్టణాలు, గ్రామాల్లో యాత్ర చేశానన్నారు. ప్రజలందరూ నిర్భయంగా ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

చింతకాని, మే 11 : మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ ఈ నెల 7వ తేదీ నుంచి అదృశ్యమైనట్లు ఆమె భర్త చింతకాని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాధు చేశారు. భర్త ఫిర్యాధు మేరకు ఎస్సై షేక్ నాగుల్‌మీరా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోల్ లోడింగ్ తగ్గించారంటూ నిరసన

సత్తుపల్లి టౌన్, మే 11: సింగరేణి సంస్థ కోల్ లోడింగ్ తగ్గించిందని నిరసిస్తూ సత్తుపల్లి లారీ యజమానులు శనివారం సాయంత్రం నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. స్థానిక సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్ వద్ద ధర్నా చేశారు. అనంతరం సత్తుపల్లి లారీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండపల్లి రమేష్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లి నుంచి కొత్తగూడేనికి రవాణా అయ్యే బొగ్గును లారీలకు లోడింగ్ తగ్గించి రైల్వేమార్గాన పంపుతుందన్నారు. దీంతో అసోసియేషన్‌లో ఉన్న 786 లారీలు ఖాళీగా ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సత్తుపల్లి సింగరేణి సంస్థ నుంచి 9వేల టన్నుల బొగ్గును లారీల ద్వారా కొత్తగూడెంకు తరలించామని, ప్రస్తుతం 300 టన్నులు బొగ్గు లారీలకు ఇవ్వడం గగనంగా మారిందన్నారు. సింగరేణి సంస్థపై ఆధారపడి లారీలు కొనుగోలు చేసిన యజమానులు నేడు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి నెలకొంటే డ్రైవర్లకు జీతాలు ఇవ్వలేక, లారీకి నెలవారీ కిస్తీలు కట్టలేక లారీ యజమానులు ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందని...ఇందుకు సింగరేణి సంస్థే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుకు లారీ యజమానులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో లారీ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి కందిమళ్ల బాబు, మాజీ అసోసియేషన్ అధ్యక్షుడు పీఎల్ ప్రసాద్, చెన్నాచారి, లారీ యజమానులు పాల్గొన్నారు.

తలపై సిమెంట్‌బ్రిక్ పడి వ్యక్తి మృతి

ఎర్రుపాలెం, మే 11 : తలపై సిమెంట్ బ్రిక్ పడి వ్యక్తి మృతిచెందిన ఘటన శనివారం మండలంలోని మొలుగుమాడు- శఖునవీడు గ్రామాల మధ్య చోటు చేసుకున్నది. కృష్ణా జిల్లా గంపలగూడెం గ్రామానికి చెందిన కొంగల సుధాకర్(35) సెంట్రింగ్ మేస్త్రీగా పనిచేస్తూ జీవనం గడుపుతున్నాడు. కాగా శఖునవీడులో పనిచేస్తున్న కూలీలకు సామాన్లు తీసుకువెళ్తుండగా ఎర్రుపాలెం గ్రామానికి చెందిన బిస్మిల్లా బ్రిక్స్ కంపెనీకు చెందిన ట్రాక్టర్‌లో బ్రిక్స్ తీసుకుని ఇనగాలి వైపు వెళ్తుండగా ట్రాక్టర్ పక్కన వెళ్తున్న సుధాకర్‌పై సిమెంట్ బ్రిక్ పడి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే మధిర ఆసుపత్రికి తరలిస్తుడగా సుధాకర్ మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి

కారేపల్లి, మే 11: రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కారేపల్లి క్రాస్ రోడ్డుకు చెందిన చింత లక్ష్మి (35) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చొన్న లక్ష్మి రోడ్డుపై పడిపోయింది. వెనుక నుంచి వస్తున్న ట్రాక్టర్ టైర్ లక్ష్మి మీద నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త ప్రసాద్, ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజారాం తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **పాల్వంచ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **టేకుల శైలజ** W/o : **టేకుల సంతోష్**, వయస్సు : 30సం॥లు, నివాసం : 21-1-135, నెహ్రూనగర్, పాల్వంచ పట్టణము, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలము, లింగగూడెం గ్రామపంచాయితీ పరిధిలోని గల లింగగూడెం రెవిన్యూ గ్రామ సర్వే నెం. 88,89,89/A/ఆ, 89/Bఆ, 90, 90/A2, 90/B, 90/C, 90/D, 91/B, 91/C, 91/D మరియు 93 మింజూమలేలో గల నివేశన స్థలము ప్లాటు నెం. 69, **డాక్యుమెంట్ నెం. : 1741/2021**,విస్తీర్ణము :200.00 చ॥గ॥= 167.22 చ॥మీ॥ గల స్థిరాస్థినకు హద్దులు : **తూర్పు** : 30 అ॥ వెడల్పు గల రోడ్డు, **పడమర** : ప్లాటు నెం. 78, **ఉత్తరం** : ప్లాటు నెం. 68, **దక్షిణం** : ప్లాటు నెం. 70.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పనమా రాజ్యలక్ష్మి** W/o : (లేటు) **పనమా నాగేశ్వరరావు**, వయస్సు : 55 సం॥లు, నివాసం : ఇ.నెం. 5-25, తుమ్మూరి రామారావు రోడ్డు, సత్తుపల్లి నగర పంచాయితీ, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రి